మినీ కథ

# (అ) నాగరికత

పెళ్ళి చూపులాన్నడు :- నవ నాగరికత పుట్టిపడ్డట్టు డ్రసప్ అయ్యేడు. కానీ అమ్మబాబోయ్ బొంబాయిలో వుద్యోగమే ..ఎలా వుంటుందో ఆయనతో జీవితం.....

బాజాలూ - బజంత్రీలు .. "విష్ యూ హేప్ మేరీడ్ లైఫ్"

హేన్‌కపుల్ :- మెరీన్‌డ్రయివ్, ఎల్ఫెంటా కేవ్స్, హేగింగ్ గార్డెన్స్

సంసార సాగరం :- బుజ్జిగాడు పాలసీసాలు రేషన్‌క్యూలు

(బి) నాగరికత :- "నీ అంత పల్లెటూరి దాన్ని బొంబాయి తీసుకొచ్చేను"

"అవును. ముందే మనకా సంగతి తెలుసు"

"మాటకు మాట జవాబిస్తున్నావు"

"వున్నమాటన్నావు. పెళ్ళయి మూడు సంవత్సరాలైంది. ఆ మాత్రం చనువు అధికారం నాకు లేవా ?"

"మాటలు నేర్చేవు"

"మీరీ మాట అంటారని పెళ్ళికి ముందే ఆలోచించేను"

"నీ జాగ్రత్తలో నువ్వున్నా వన్నమాట"

(పెరిగిపోతున్న ఈ అనాగరికతకు ముగింపిచ్చినా వాస్తవానికి దూరం అనిపిస్తుంది - అందుకే ముగింపు పాఠకులకే వదిలేస్తున్నా(ను) ★

గుడిమెట్ల గోపాలకృష్ణ